నేటి దినపత్రిక

# సూర్య

18 వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 21 ఏప్రిల్ 2025 | పేజీలు 8

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

### వాడవాడలా వేడుకలు..సేవా కార్యక్రమాలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా జిల్లావ్యాప్తంగా టీడీపీ శ్రేణులు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాడవాడలా వేడుకలు నిర్వహించగా.. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. తమ అధినేత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని టీడీపీ శ్రేణులు దేవున్ని ప్రార్థించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 75 ఏళ్ల వయసులో కూడా సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్న ఘనత తమనేత చంద్రబాబుకే ఉందని పేర్కొన్నారు.

లోపల పేజీలో


## భర్తీకి నోచుకోని

# నుడా వైస్ చైర్మన్ పోస్ట్

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :**




నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ పోస్టు భర్తీకి నోచుకోలేదు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఇన్చార్జి వైస్ చైర్మన్‌గా ఉన్న మల్లవరపు సూర్యతేజ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయిన విషయం తెలిసిందే. దీంతో ఈ పోస్టుకు ఇప్పటి వరకు ఇన్చార్జిగా ఏ అధికారిని నియమించలేదు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో కీలకమైన వైస్ చైర్మన్ పోస్టు గత కొంతకాలం నుంచి ఇన్చార్జి తోనే కొనసాగుతుంది. ఇన్చార్జి వైస్ చైర్మన్ ఉండడంతో పూర్తిస్థాయిలో కార్యాలయంపై పట్టు సాధించలేక ఉన్నారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా అధికారిని నియమిస్తే నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అభివృద్ధి పథంలో పయనించనుంది. నగరపాలక సంస్థ కమిషనర్ కు ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడంతో ఆయన పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం జరిగేది. దీంతో నగరాభివృద్ధి ఆశించిన విధంగా జరగకపోవడం విశేషం. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో గత కొంత కాలంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టు, ఇద్దరుఅసిస్టెంట్ ఇంజనీర్ల పోస్టులు భర్తీకి నోచుకోలేదు. అదేవిధంగా నుడాలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం ఇన్చార్జీలు కార్యాలయంపై పర్యవేక్షణ చేయకపోవడం జరిగేది. దీంతో ప్రతి పనికి అక్కడ సిబ్బంది వైస్ చైర్మన్ కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడేది. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి పూర్తిస్థాయిలో వైస్ చైర్మన్ పోస్టు భర్తీ చేస్తే నుడా అభివృద్ధి చెందనుంది.






## వైభవంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

# మహా మృత్యుంజయ హెూమం

**మార్మోగిన మంత్రోచ్ఛారణలు**

**వేద పండితులకు 53.91 లక్షల సంభావనల పంపిణీ**

**8 వేల మందికి దుస్తుల పంపిణీ**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు పట్టణంలో ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా, భారీస్థాయిలో బృహత్తర హెూమాది పూజా కార్యక్రమాలతో, దిక్కులు పిక్కటిల్లే బాణాసంచా శబ్దాలతో, వేదపండితుల మంత్రోచ్ఛారణల హెూరుతో, పసుపు జెండాల రెపరెపల మధ్యన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అత్యంత ఘనంగా నిర్వహించారు. పట్టణమంతా పసుపుమయం కాగా.. ఎటు చూసినా తెలుగుదేశం నాయకులు వాహనాలకు పార్టీ జెండాల రెపరెపలతో ర్యాలీగా హెూమం నిర్వహించిన ఏఎం సీ యార్డు ఎదుట కాలేజీ క్రీడా ప్రాంగణానికి తరలి వస్తుండగా.. వేలాది గా నియోజకవర్గ స్థాయి నుండి వచ్చిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య వేద, ఆగమ పండితుల

02లో

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా

# చంద్రబాబు పాలన

### ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



***జలదంకి, మేజర్‌న్యూస్ :***

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి పీ-4 కార్యక్రమాన్ని విస్తృతం చేసేందుకు రాష్ట్రస్థాయి సొసైటీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం జలదంకి మండలంలో జరిగిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతోపాటు నూతనంగా నిర్మించిన రోడ్లు భవనాలను ఆయన ప్రారంభించారు. ముందుగా జమ్మలపాలెంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనం,

-మిగతా 2లో



## నేరాలు నియంత్రణకు

# డ్రోన్ నిఘా

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య సూచనల మేరకు.. టౌన్ డీఎస్పీ పి.సింధుప్రియ అధ్వర్యంలో టౌన్ సీఐల సమక్షంలో డ్రోన్‌తో నెల్లూరు పట్టణ, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి.. పట్టణ సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నెల్లూరు పోలీసులు అడ్డుకట్ట వేస్తున్నారు. నెల్లూరు పట్టణ, శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ.. జల్లెడ పడుతున్నారు. అందులో భాగంగా ఆదివారం ఓపెన్ డ్రింకింగ్‌పై ఉక్కుపాదం మోపుతూ 70 కేసులు నమోదు చేశారు. గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా.. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తిస్తామన్నారు. నేర నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచామన్నారు. క్రైం ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టామన్నారు. నేరాలు జరిగేందుకు

-మిగతా 2లో




# ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిన తన అపార అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న చంద్రబాబు నాయుడుకు ఆ భగవంతుడి ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. తన పరిపాలన దక్షతతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని, రైతుల జీవనాడి పోల వరాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు, కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చంద్రబాబు పాలన



*(మొదటి పేజీ తరువాయి)*

సిసి రోడ్లను ప్రారంభించి చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జలదంకి బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గమల్లపాలెం, కమ్మ పాలెం గ్రామాల్లో సిసి రోడ్లను ప్రారంభించారు. అలాగే జలదంకి పంచాయతీలోని రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. తదుపరి జలదంకి సచివాలయంలో పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో అర్హులైన రైతులకు సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందజేశారు. జలదంకిలో ఎంపీపీ నిధులు 10 లక్షలతో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజలఆత్మ గౌరవం నినాదంతో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ చంద్రబాబు ఆత్మ విశ్వాసం నినాదంతో తెలుగు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు భావితరాల భవిష్యత్తుకు అహిర్నస్తులు శ్రమిస్తున్నారని అలాగే మహిళ సాధికారాతకు పెద్దపేట వేసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. గత వైసిపి పాలనలో వ్యవస్థలు నీరుగారిపోవడంతో ప్రజలకు ఆర్థిక ఇబ్బందులతోపాటు పేదరికాన్ని చవి చూసారన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్కొక్క హామీను నెరవేర్చుకుంటూ ప్రజల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతుందని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాల్లో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్యన శతాధికంగా ఆయురారోగ్యా, ఐశ్వర్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్పీ చంచల్ బాబు యాదవ్, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య,మండల అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, జయ చంద్ర రెడ్డి,పూనూరు భాస్కర్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి,కూరపాటి మాలకొండ రెడ్డి (చిన్న) మందపల్లి మాలాద్రి యాదవ్,కుంకుమ వెంకటేశ్వర్లు, అప్పలనాయుడు, ఐ టీడీపీ అధ్యక్షులు ఏగూరు రఘు,జాజుల శివరామయ్య యాదవ్, పులిగుంట మహేందర్ రెడ్డి, ఒంగోలు మదన్,మారుబోయిన నారాయణ యాదవ్, సింగమనేని మనోజ్ యాదవ్ జనసేన నాయకులు తోట మురళి, నిమ్మలపల్లి రామచైతన్య, జానీ బాయ్, బిజెపి నాయకులు ముడి కిషోర్ రెడ్డి, వంటేరు రాకేష్ రెడ్డి, ఎంపీడీవో బ్రహ్మయ్య, పంచాయతీ రాజ్ ఏఈ వాణి, వ్యవసాయ అధికారిని శైలజ, మండలంలోని, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మహా మృత్యుంజయ హెూమం


*(మొదటి పేజీ తరువాయి)*

మంత్రోచ్చారణలతో నవ నదీజలాలు, సప్త కలశాలతో శాస్త్రోక్తంగా బృహత్తర మృత్యుంజయ హెూమాన్ని నిర్వహించారు. ఒక నాయకుడి జన్మదినోత్సవాన్ని ఇప్పటి వరకు ఆత్మకూరు చరిత్రలో ఇంతటి ఘనమైన కోలాహల కార్యక్రమం నిర్వహించలేదని పలువురు చర్చించుకోసాగారు. సకల పూజా కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, హెూమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8 వేల మంది పేదలకు దుస్తులు, తిరుమల లడ్డుప్రసాదాలను మంత్రి రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. రాష్ట్రంలోని 599 మంది వేద పండితులకు నెలకు 3 వేల వంతున 3 నెలలకు సంబంధించి 53.91 లక్షల రూపాయల సంభావనలను మంత్రి పంపిణీ చేశారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ బృహత్తర మృత్యుంజయ హెూమం, పూజలు నిర్వహించామన్నారు. రాష్ట్రానికి సుదీర్ఘకాలం చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలకు సేవలందించాలన్నారు. తనకు ముఖ్యమంత్రి అప్పగించిన దేవాదాయ శాఖ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించానని, తమ శాఖకు సంబంధించి ఎన్నికల హామీల్లో 95 శాతం అమలు చేశామని, అనేక సంస్కరణలు తెచ్చామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. దేవాదాయశాఖ జోనల్ అధికారి, శ్రీకాళహస్తి ఆలయ ఈవో టి.బాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆగమ పండితులకు చెక్కుల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, ఆనం రంగమయూర్‌రెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, ఆత్మకూరు మండలాధ్యక్షుడు



కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకర పెంచల చౌదరి, కేతా విజయ భాస్కరరెడ్డి, అనంత సాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం మండలాల టిడిపి అధ్యక్షులు మునగపాటి సునీతాజుబ్బరాజు, ఆరికట్ల జనార్ధన్ నాయుడు, అబ్బూరు రమేష్‌నాయుడు, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, ఆత్మకూరు సాగునీటి సంఘ చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణు, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, షేక్ మహబూబ్‌బాషా, కొవ్వోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్య యాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మొలబంటి రాజశేఖర్, జిల్లా టిడిపి నాయకులు చంద్రా వెంకట సుబ్బానాయుడు, మద్దినేని నారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరు బాబునాయుడు, తెలుగుదేశం వివిధ స్థాయి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కాటంరెడ్డి నారశింహారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, దోర్నాదుల సురేష్‌బాబు, పూనుగుంట ధనుంజయ, షేక్ జిలానిబాషా, పొన్నూరు హజరత్తయ్య, నాగభూషణమ్మ, రేష్మా, మంగమ్మ, చెరుకూరు పద్మావతమ్మ, తోట సుబ్బారావు, తోడేటి వెంకటయ్య, గోరీషబ్బీర్, చీర్ల వెంకటేశ్వర్లు, రబ్బాని, కొవ్వోలు చిన్నపురెడ్డి, నాగినేని పెంచలనాయుడు, తూమాటి తిరుపతినాయుడు, మంతు యానాదిరెడ్డి, ఆత్మకూరు టౌన్, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంత సాగరం, సంగం, చేజర్ల, మర్రిపాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాగానికి హాజరైన వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆయనకి ఆయురారోగ్యాలు కలగాలని రాష్ట్రం అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఆత్మకూరు నియోజకవర్గంలో తలపెట్టిన యాగానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు పాలనలో అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు చేపడుతున్నారని చెప్పారు.

## నేరాలు నియంత్రణకు డ్రోన్ నిఘా



*(మొదటి పేజీ తరువాయి)*

ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి, పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ తీరాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేశామన్నారు. కావున ఎవరైన చట్ట వ్యతిరేక, క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవించడం, అమ్మడం, రవాణా చేసే వారు పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, నేరాలు నియంత్రించేందుకు వినూత్న చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## సీఎం పుట్టినరోజు సందర్భంగా..
## మహిళలకు చీరలు పంపిణీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా నగరంలోని జేమ్స్ గార్డెన్‌లో నగర డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఆదివారం ఉదయం రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం వందలాది మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా నగర నియోజకవర్గంలో మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచనల మేరకు కేకు కటింగ్, వందలాది మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో లమ నాయకుడు చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు అస్మమైనుద్దీన్, గోగుల నాగరాజు, నిశ్చల్ కుమార్‌రెడ్డి, వడ్లమూడి చంద్ర, అల్లంపాటి జనార్దన్ రెడ్డి, మైనార్టీ హాజీ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందాలి

- వక్ఫ్ చట్ట సవరణలపై ఏప్రిల్ 22న లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జిల్లా సదస్సు
- భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు లౌకిక ప్రజాస్వామిక వాదులందరూ ఐక్యం కావాలి




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్రోద్యమ ఫలాలను భారతదేశంలోని ప్రతి పౌరుడికి అందేవిధంగా భారత రాజ్యాంగ స్ఫూర్తిని భారత దేశ పరిస్థితులకు అనుగుణంగా నాటి పాలకులు పొందుపరచడమైనదని ఆ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక బాలాజీ నగర్‌లోని సిపిఎం నెల్లూరు జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ.. కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల మధ్య విద్వేషాలు, విభజన సృష్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తుందని అన్నారు. 370 ఆర్టికల్, పౌరసత్వ చట్ట సవరణ లాంటి అనేక ప్రయత్నాలు కొనసాగించిందని అన్నారు. దానిలో భాగంగానే నేడు వక్ఫ్ చట్ట సవరణలను వేదిక మీదకు తెచ్చినదని అన్నారు. భారత రాజ్యాంగ ఫలాలు దేశంలో నివసించే ప్రతి పౌరుడికి సమానంగా అందాలని నాటి స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని భారత రాజ్యాంగంలో నింపి లౌకిక కూర్పును భారతదేశానికి అనుగుణంగా నాటి పాలకులు చేయడం జరిగినదని అన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ, తిలోదకాలు ఇచ్చి భారత ప్రజల మధ్య విచ్ఛిన్నకరమైన విభజన రేఖను సృష్టించేందుకు బిజెపి ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. నాటి స్వాతంత్రోద్యమ అమరవీరుల త్యాగాలు వృధా కాకుండా దేశంలోని ప్రతి పౌరుడికి సమానంగా స్వాతంత్ర ఫలాలు అందే విధంగా భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు లౌకికవాదులు, ప్రజాస్వామిక వాదులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విచ్ఛిన్నకరమైన, అన్యాయమైన వక్ఫ్ చట్ట సవరణలను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 22 సాయంత్రం 5 గంటలకు నెల్లూరు అపోలో హాస్పిటల్ ఎదురుగా వున్న డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్‌యుసిఐ జిల్లా నాయకులు బసవరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ బి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్.రషీద్ పాల్గొన్నారు.

# దైవ దర్శనానికి వెళ్లి వస్తూ పరలోకాలకు..

- సరిహద్దులో బైక్ బోల్తా
- యువతీ, యువకుల దుర్మరణం




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆ యువతి యువకులు దైవదర్శనానికి వెళ్లి వస్తూ తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం సంభవించి పరలోకాలకు ఏగారు. తమ సమస్యలు తీర్చమని కోర్కెలు నెరవేర్చమని దేవుణ్ణి ప్రార్థించి ఇంటికి వెళ్లే లోపే వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దైవదర్శనంలో ఏమి కోరుకున్నారో తెలియదు గాని మొత్తానికి తమ ప్రాణాలనే కోల్పోయారు ఆ భక్తులు. ఈ సంఘటన జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండల అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఇక పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి గ్రామ అటవీ ప్రాంతం సమీపంలో నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై వేగంగా ప్రయాణిస్తూన్న బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో యువతీ ఝాన్సీ(26) అక్కడికక్కడే మృతి చెందగా, మల్లు నరసింహులు(26) గాయాలతో బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ మార్గమధ్యంలోనే మృతి చెందాడు. దైవదర్శనం (పెంచలకోన) నిమిత్తం తిరుగు ప్రయాణంలో బద్వేల్ కు వెళ్తుండగా మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి అటవీ ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు. ఒక్కసారిగా రెండు ప్రాణాలు పోవడంతో ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

# గర్భిణీలు, బాలింతలకు అత్యంత ప్రయోజనకరం పౌష్టికాహారం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అత్యంత ప్రయోజనకరం, అనివార్యమని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని సుందర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపివో సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ రత్నమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త పి.రాధ నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల అవగాహనా కార్యక్రమంలో రత్నమ్మ ప్రసంగించారు. అందరికీ అవగాహన కల్పించేలా పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. పౌష్టికాహార కూరగాయాలు, పండ్లు, చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సదస్సులో రత్నమ్మ ప్రసంగించారు. పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలకు అత్యంతావశ్యకమని, అందుకే ప్రభుత్వం పౌష్టికాహారం, పాలు, కోడిగ్రుడ్లు, బాలామృతం తదితరాలను అందిస్తుందని తెలిపారు. దాంతోపాటు తమకు అందుబాటులో లభించే వివిద పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని, రక్తహీనత సమస్య తలెత్తబోదని ఆమె పేర్కొన్నారు. పోషణ్‌పక్వాడ్‌లో భాగంగా మాతా, శిశు సంరక్షణకోసం 1000రోజుల కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పకుండా అవగాహన పెంపొందించుకోవాలని, పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని ఆమె కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాలను లబ్దిదారులే తప్పకుండా వినియోగించుకోవాలని రత్నమ్మ కోరారు. సమాజంలో మహిళలందరికీ అవగాహన పెంపొందించి తగిన చైతన్యం తేవాలన్న లక్ష్యంగా ప్రతిఏటా అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ర్యాలీలు, సదస్సులు, శ్రీమంతం కార్యక్రమాలు, గృహసందర్శనాలు తదితరాలన్నింటిని నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొంటూ ప్రధానంగా గర్భిణీలు, బాలింతలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు టి.సునీత, పి.భవాని పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 80మంది యువత తమ రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కె.వి రత్నం, ఎం.గోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ.. రక్తదానం మరొకరీ ప్రాణదానంగా ఉంటుందని తెలిపారు ప్రస్తుత పరిస్థితులలో రోడ్డు ప్రమాదాలు వాహన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అలాంటి వారికి రక్తం యొక్క అవసరం ఎక్కువగా ఉంటుందని ఇలాంటి రక్తదాతల వల్ల సేకరించిన రక్తం వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు. కావున రక్తదానం పై అపోహలు లేకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ రక్తాన్ని దానం చేసినట్లయితే మన శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. యువత ఎలాంటి కార్యక్రమాలకు ముందుండి పదిమందికి సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి పాములపాటి మాల్యాద్రి చింతం సుబ్బారెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు యువత ఉన్నారు.

## రోడ్డా వారి పెళ్లి సందడిలో మేకపాటి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన రోడ్డా కొండయ్య వెంగమ్మ దంపతుల కుమారుడు మహేష్ వివాహ వేడుకలకు ఉదయగిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తమేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు వింజమూరులోని విఆర్ ఫంక్షన్ ప్లాజాలో జరిగిన ఈ కార్యక్రమంలో వధూవరులను మంగళాక్షితలతో ఆశీర్వదించి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసరెడ్డి వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ గణపం రమేష్ రెడ్డి మాజీ కన్వీనర్ మద్దూర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ మర్రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి కాటం రవీంద్రారెడ్డి ఇర్మియ కొండయ్య కుటుంబ సభ్యులు బంధువులు ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

### చంద్రబాబుకు శుభాకాంక్షలు

## తెలిపిన టీడీపీ వీరాభిమాని



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం వీరాభిమాని గుణ్ణం లక్ష్మి తన భర్త శ్రీనివాసరెడ్డితో కలిసి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాలలో తిరుగులేని నాయకునిగా అభివృద్ధిలో అతను ఎవరు సాటి లేని విధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు పయనింప చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలోని పేదరికం తరిమికొట్టేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తూ ప్రజలకు మేలైన పరిపాలనను అందిస్తున్నారన్నారు. అలాంటి మహానేత అధికారాలపాటు సంపూర్ణ ఆరోగ్యంతో చల్లగా వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలిపారు.

# మహాలక్ష్మి పురం ప్రిమియర్ లీగ్ సీజన్ వన్ ప్రారంభం



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరు మండలం కోడూరు పంచాయతీలో ఉన్న చెన్నపల్లి పాలెం, జిల్లా పరిషత్ హై స్కూల్‌లో, బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో, ఆయన 135వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మహాలక్ష్మి పురం ప్రిమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ మొదలుపెట్టారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ ఊటుకూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టీమ్ ప్రతినిది ఊటుకూరు ధర్మదేవ్, ఈ క్రికెట్ క్రీడా పోటీల ప్రాధాన్యతను తెలిపారు. ఇటీవల అధిక సంఖ్యలో యువత బెట్టింగ్ యాప్‌లతో పెడమార్గం పట్టి వ్యసనాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని ధర్మదేవ్ ఆవేదన వ్యక్తం చేశారు, సాధ్యమైనంత వరకు బెట్టింగ్ యాప్‌ల నుంచి యువతను సన్మార్గంలో మళ్లించేందుకు ఈ క్రికెట్ పోటీలపై ఆసక్తి కలిగిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా నాలుగు టీములు ఇందులో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల నిర్వహణకు స్థానిక దాతలు సహకరించినట్లు చెప్పారు. వారి సహాయానికి క్రికెట్ టీం నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రాంతానికి చెందిన పలువురు యువకులు ఈ క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు ముందుకు రావడం శుభ పరిణామన్నారు. ఎంతో సదుద్దేశంతో యువతను గాడిలో పెట్టే ప్రయత్నంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చింత సుమన్, కైలాసం రాజా, ఊటుకూరు అవినాష్, కాయల సురేష్, నాగేంద్ర, శ్యామ్ కుమార్ దయాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాతకు జన్మదిన శుభాకాంక్షలు

- నాడు హైదరాబాద్ నగరాన్ని ఐటీ హబ్‌గా మార్చిన విజనరి
- చంద్రబాబు నాయుడు జన్మదినం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశయాలు, ఆకాంక్షల పర్వదినం : ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి కేక్ కట్ చేసి బుచ్చిరెడ్డి పాళెం ప్రజల తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కౌన్సిలర్లు తెలుగుదేశం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి పేదలకు అన్నదానం చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ అలుపెరుగని శ్రామికుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి దార్శనికుడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవలను కొనియాడారు. చంద్రబాబు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక విజనరీ, ఒక సంస్కర్త, మరియు తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా అభివర్ణించారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా నేడు అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చి దిద్ది ఆంధ్రుల కోసం ఆధునిక రాజధాని నిర్మాణం తలపెట్టిన దార్శినికులు ప్రశంసించారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి తన కఠోర శ్రమ, దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రిగాఎదిగి ఒక సామాన్య వ్యక్తి అసాధారణ ఫలితాలను ఎలాసాధించగలడో చాటి చెప్పడానికి చంద్రబాబు జీవితం ఉదాహరణగా చెప్పుకోవచ్చున్నారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్యలతోపాటు బుచ్చిరెడ్డిపాళెం పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకత్వం ఆదివారం ఘనంగా చేసింది. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి కేకు కట్ చేశారు. పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, పట్టణ అధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులునీళ్ళ రాంబాబు, ముతిన్ గౌడ్, ఎల్లయ్య, సుంకర శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు పార్టీ నాయకత్వం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసింది. అనంతరం పార్టీ జనరల్ సెక్రెటరీ నీలం మాట్లాడారు. కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ కు అనుభవం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. 75 సంవత్సరాల వయసులో కూడా గొప్ప పరిపాలనందిస్తున్న మహా నాయకుడు చంద్రబాబుకు దేవుడు మరింత శక్తి ఇవ్వాలని ఆయన అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్ళల్లో తీసుకువస్తూ పరిపాలన చేస్తున్న ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పార్టీ జనరల్ సెక్రటరీ అన్నారు. మంచి పాలన తెలుగుదేశం ప్రభుత్వానికి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్‌రోడ్డు వద్ద చలివేంద్రం ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ బైపాస్‌రోడ్డు వద్ద వెంకట్రావుపల్లి వంతెన సమీపంలో ఆదివారం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు జనసేన, వైఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో చలివేంద్రను పాతపాటి వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్నందున బైపాస్‌మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే వందలాదిమంది సౌకర్యార్థం చలివేంద్రను ఏర్పాటు చేశామని, తమవంతుగా వారి దాహార్తిని తీర్చేలా సౌకర్యం కల్పించామన్నారు. ఈకార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకుడు జెపిప్రసాద్, పట్టణ నాయకులు మాధవలక్ష్మిశెట్టి, పాటి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# వీరేంద్ర చౌదరి చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొత్తూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వీరేంద్రచౌదరి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడును యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజకీయాల్లో ఒక చెరగని ముద్ర చంద్రబాబు నాయుడు వేశారన్నారు. ముందుచూపుతో రాష్ట్రాన్ని అభివృద్ధివైపు అడుగులు వేయించగల సమర్ధుడు చంద్రబాబు అని కొనియాడారు. టీడీపీ పార్టీకి ఎన్టీఆర్ లేని లోటును చంద్రబాబు నాయుడు తీర్చారన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మునగాల రంగారావు, బొద్దుకూరు సుధీర్, గంపల అనిల్ కుమార్, గుండాల కృష్ణారెడ్డి, రామచంద్రయ్య, బాల బొమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు

● చెంచు కిషోర్ యాదవ్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు అని నెల్లూరు జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నబోయిన చెంచు కిషోర్‌బాబు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఇందుకూరుపేట మండలంలోని పున్నూరు గిరిజన కాలనీలో టిడిపి నేతలతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్నారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి రాష్ట్ర అభివృద్ధికి మెట్లువేగల సమర్థవంతమైన నేత చంద్రబాబు అని కొనియాడారు. 75 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న రెట్టింపు ఉత్సాహంతో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు పాటు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సారధ్యంలో కోవూరు నియోజకవర్గం అభివృద్ధి వైపు పరిగెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలబొమ్ము వెంకటేశ్వర్లు, టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో..

# చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో కొలువై ప్రసిద్ధి చెందిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో గ్రామంలోని టిడిపి నాయకులు ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. నిండు నూరేళ్లు సంతోషాలతో చంద్రబాబు నాయుడు జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపట్నం గ్రామం నాయకులు కొండూరు వెంకటరమణారెడ్డి, గుండాల కృష్ణారెడ్డి, బొద్దుకూరు. సుధీర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను మర్రిపాడులో టీడీపీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశాలతో మర్రిపాడు బస్టాండ్ సెంటర్ నందు సర్వమత ప్రార్థనలతో, కేక్ కట్ చేసి స్వీట్‌లు పంచుకొని మండల నాయకులు టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి పుట్టినరోజు సంబరాలు జరిపారు. ముందుగా స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబునాయుడు ప్రజల మదిలో నిలిచారన్నారు. గత ఐదేళ్ల రాక్షస పాలన చూసిన ప్రజలు చంద్రబాబు నాయుడుకి రికార్డు స్థాయిలో పట్టం కట్టడం ప్రతి ఒక్కరూ గమనించదగ్గ విషయం అన్నారు. రాజకీయ ఆరాగ్రం చేసిన దగ్గర నుంచి ప్రజల కోసం రాష్ట్రం కోసం పాటు పడుతున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నియోజకవర్గంలో పాటు మర్రిపాడు మండలాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. దేవాలయాల అభివృద్ధికి మండలంలోని గ్రామాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడి అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో



మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు, మాజీ కన్వీనర్ శాఖమూరి నారాయణ, చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎంపీపీ కటారి రమణయ్య, భీమవరం సొసైటీ మాజీ ప్రెసిడెంట్ ఎర్రమల చెన్నారెడ్డి, ఎలగాల వెంకటేశ్వర్లు, మల్లు స్వాతి రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు కోనంకి శ్రీనివాసులు నాయుడు, మందాది శ్రీరాములు, చిలకపాడు మాజీ సర్పంచ్ క్రిష్టిపాటి మధుసూదన్ రెడ్డి, కర్రావుల శ్రీనివాసులు, రాటకొండ వెంకటేశ్వర్లు, గంగినేని శ్రీనివాసులు, మాడుపూరు చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇర్లపాడులో పాఠశాల వార్షికోత్సవం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ, గ్రామస్తుల సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున వార్షికోత్సవాలు నిర్వహించడం అభినందనీయమనీ, విద్యార్థుల్లో ఉండే అంతర్గత శక్తులను వెలికితీయడానికి ఇవి దోహదం చేస్తాయనీ, ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలంలోని అన్ని పాఠశాలల లోని ఒకటి నుంచి ఐదో తరగతి చదివే విద్యార్థులకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మర్రిపాడు మండల పరిషత్ అధ్యక్షులు గంగవరపు లక్ష్మీదేవి, మాజీ వైసీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మంచి పాఠశాలల ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమనీ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం జరిగిన విద్యార్థుల ప్రతిభా పాటవాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య, ఇర్లపాడు సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సుబ్బరాయుడు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు పీ.ఎస్.బీ శ్రీనివాస్, చిన్నపిల్లల వైద్యురాలు అమర జ్యోతి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ, ఎంఆర్జీ రాజేంద్ర కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు కటారి సుధాకర్, మౌనిక, రమేష్ బాబు, మరియమ్మ, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఆరోగ్య అధికారి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా ఆదివారం నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ చైతన్య 17వ వార్డ్ ధనలక్ష్మిపురం, నారాయణ మెడికల్ కాలేజ్ రోడ్డు వద్ద జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. మస్టర్ 5.30 గంటలకు ప్రారంభించలేదని ఆ వార్డు సెక్రటరీలను మందలించారు. అదేవిధంగా 18వ వార్డ్‌ను సందర్శించి తక్కువ కార్మికులు హాజరవ్వడం గమనించి ఆదివారం కూడా తగినంత మంది హాజరవ్వాలని సూచించారు. 16వ వార్డు చిల్డ్రన్స్ పార్క్ దగ్గర చెత్త తీసుకువెళ్ళు ట్రాక్టర్ డ్రైవర్‌తో మాట్లాడి ఏ సమయానికి వస్తున్నారు. ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారు అని వివరాలు తెలుసుకున్నారు. ప్రతి సెక్రటరీ శానిటేషన్ కు సంబంధించి ప్రతి ఒక్క పనిని లాగ్ బుక్ పెట్టి అందులో పొందుపరచవలసిందిగా సూచించారు. ఆదివారం కూడా శానిటరీ సెక్రటరీస్, ఇన్స్పెక్టర్స్, సూపర్వైజర్స్ అందరూ ఫీల్డ్‌లో తిరుగుతున్నారా లేదా అని సెట్స్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పురపాలక శాఖ మంత్రి



డాక్టర్ పి.నారాయణ ఆదేశాల మేరకు శానిటరీ సిబ్బంది అందరూ ఫీల్డ్‌లో సమయానికి హాజరవాల్సిందిగా సూచించారు. హాజరుకాని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా ఆదివారం వెంకటేశ్వరపురం 54వ డివిజన్‌లో కార్పొరేటర్ సఫియా ముజీర్, ముజీర్‌బాష వారి సోదరుల ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలంతా ఎంతో సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో సీఎం జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బూదవాడ పంచాయతీ కృష్ణాపురంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆ పంచాయతీ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేకును కట్‌చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన రాష్ట్రానికి చేస్తున్నటువంటి సేవలను గుర్తు చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. అదే బాటలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధితోపాటు మర్రిపాడు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఏది ఏమైనప్పటికీ గత ప్రభుత్వ పాలనలో ప్రజలు పడిన అగసాట్లను తొలగించి పరిపాలనను ముందుకు సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 కాలాలపాటు చల్లగా ఉండాలని దీవిస్తూ కేకును సెంటర్లోని దుకాణదారులకు వృద్ధులకు చిన్నారులకు ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బూదవాడ సర్పంచ్ మంచాల హరిబాబు, బేరి ఈశ్వర్ రెడ్డి, రుద్ర కృష్ణారెడ్డి, మేకల వెంకటసుబ్బయ్య, జెర్రిపోతు రామచంద్రయ్య, మా బాష, నల్లి పోగు సౌలు, నల్లి పోగు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చేతి బోరు.. ఎవరికి పట్టని తీరు

### మరమ్మత్తులపై దృష్టి సారించిన అధికారులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని గుళించర్ల పంచాయతీ పరిధిలో అరుంధతి వాడ సమీపాన ప్రయాణికులకు నిర్దేశించిన బోరు మరియు పక్కనే ఉన్నటువంటి ఎస్సీ కాలనీలో మరో బోరు ఎప్పటినుంచో పనిచేయకపోవడం వాటిని అధికారులు గుర్తించకపోవడం గమ్నార్థమని ప్రజలు వాపోతున్నారు. అయితే పల్లెల దాహం తీర్చడంలో చేతిపంపుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుంది. అయితే అధికారులు ఆ బోర్లను పట్టించుకోకపోవడం వలన మంచినీటి పథకాలు పడకేసినప్పుడు అవి ఆధారపడతాయి. అలాంటి బోర్లు చెడిపోయినప్పుడు మరమ్మతులపై అధికారులు దృష్టి సారించక పోవటవలన నిరుపయోగంగా మారుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి చేతిపంపు బోర్లపై దృష్టి సాధించగలరని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

## దామిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన జగన్



**కావలి, మేజర్‌న్యూస్ :** దామిశెట్టి శ్రీనివాస నాయుడు గుండెపోటుతో హఠాన్మరణంతో అని అభిమానులు దిగ్భ్రాంతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే రామ్‌రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసి విషయం తెలియజేయడంతో, స్పందించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చరవాణి ద్వారా వారి కుమారుడు సుధీర్ నాయుడుతో మాట్లాడడం జరిగింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకి ధైర్యం నింపి నేనున్నాను అని భరోసా కల్పించారు.

# ఘనంగాచంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా వెంకటాచలంలోని సెయింట్ మేరీస్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకృష్ణయ్య నాయుడు ఆధ్వర్యంలో జరిపారు. వేడుకలు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకంతో ప్రారంభమయ్యాయి. అనంతరం టీడీపీ నాయకులు ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులకు ప్రత్యేక భోజనాన్ని టీడీపీ శ్రేణులు అందించారు. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, కుంకాల దశరథనాగేంద్ర ప్రసాద్, కట్టంరెడ్డి రాధాకృష్ణారెడ్డి, చల్లా నాగార్జునరెడ్డి, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, ఈపూరు మురళీధర్ రెడ్డి, శ్రీనితారెడ్డి, మునుస్వామి, శేక్ అన్వర్, మస్తానయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావూరి రాధాకృష్ణయ్య నాయుడు మాట్లాడుతూ.. 28వ ఏటే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన చంద్రబాబు



ఇప్పటివరకు 8సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాలుగోసారి ముఖ్యమంత్రి గా రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. గతంలో ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చిన ఆయన, ఇప్పుడు 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌తో దేశానికే మార్గదర్శిగా నిలుస్తున్నారు. ఆయన్ను దేవుడు ఆరోగ్యంగా ఉంచి, రాష్ట్రానికి మరిన్ని సేవలందించే శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

## సంబరాలు నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా తెలుగు తమ్ముళ్లు నిర్వహించారు. మొదటిగా కావలి పట్టణంలోనే ముసులూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్న క్యాంటీన్లో ఉచితంగా భోజనాన్ని అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రం బాగుండాలన్న భావితరాల భవిష్యత్తు బాగుండాలన్న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉండాలని తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. ప్రజా సంక్షేమ సారధి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. భారత రాజకీయ చరిత్రకు పాలనతో వెనుకడుగు వేయని పోరాట పటిమతో సాధించేంతవరకు విశ్రాంతి లేకుండా కార్య దక్షతతో కోట్లాదిమంది స్ఫూర్తినిచ్చే చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ని, స్వర్ణ ఆంధ్రప్రదేశ్ గా మారుస్తున్న ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో భాగంగా కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కావలి శాసనసభలు కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రతిక్షణం ఆలోచించే వ్యక్తి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వంలో మంచి పాలన : టీడీపీ నాయకులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలకు మంచి పాలన జరుగుతుందని కృష్ణపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం గ్రామ బస్టాండ్ సెంటర్ వద్ద కర్నాల వీధి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు వై కోదండ రామయ్య, టి శ్రీధర్, ఏడుకొండలు, టి వాసు, కే.నాగరాజు, కార్యకర్తలు గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ చేశారు. అదేవిధంగా మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేసి గ్రామస్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకులు మాట్లాడారు. రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సమర్థవంతమైన నాయకుడిగా పరిపాలిస్తున్న మహా నాయకుడు చంద్రబాబు అన్నారు. అలాంటి నాయకుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని పార్టీ కార్యకర్తలు ఆకాంక్షించారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పార్టీ తెలిపింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో..

## చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం వెలుపోడు గ్రామంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు దగదర్తి మండలంలో మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో మహిళలతో వెలుపోడు సెంటర్లోని ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్రాంగణం కిక్కిరిసింది. తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి బాణాసంచా పేల్చి జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినాదాలతో పార్టీ శ్రేణులు హోరెత్తించారు. 2000కు పైగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దగదర్తి మండల టీడీపీ యువనేత మాలేపాటి భాను, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలో నందమూరి బాలకృష్ణ, నారా లోకేష్ చేతుల మీదుగా నందమూరి తారక రామారావు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపించి తమ చిరకాల కోరిక తీర్చుకుంటామని ప్రజల సమక్షంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా తెలియజేశారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల అగ్నిమాపక కేంద్ర ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు 20వ తేదీ ఆదివారంతో ముగిశాయి ముగింపు సమావేశం స్థానిక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాధికారి ఎం.చంద్రమౌళి మాట్లాడుతూ.. వేసవిలో అనుకోకుండా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ప్రజలు తమ పరిసరాలను అగ్ని ప్రమాదాలకు దూరంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక పరికరాలతో ఏ విధంగా నియంత్రించాలో వాటి నివారణ మార్గాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ప్రమాదం జరిగినప్పుడు భయపడి పోయి ఉన్నట్లయితే ప్రమాదం మరింత ఎక్కువ అవుతుందన్నారు కాబట్టి ధైర్యంతో ప్రమాదాన్ని ఎదుర్కోవాలన్నారు. ఏదైనా అగ్నిప్రమాదం సంబంధించిన 101 లేదా 08629 249101కు సమాచారం అందించాలన్నారు. కాబట్టి ప్రజలు వేసవికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని అగ్నిప్రమాదాలు కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మహేంద్ర గోపి తిరుపతయ్య వెంకటేశ్వర్లు రమేష్ మాధవ తదితరులున్నారు.

## కావలి యడవల్లిలో సీఎం జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఆత్మకూరు ఎమ్మెల్యే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశానుసారం మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఏలూరు మాలాద్రి నాయుడు, గ్రామ సర్పంచ్ ముప్పురు ధనమ్మ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏలూరు మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ.. ఇలాంటి నాయకులు యుగానికి ఒక్కడు మాత్రమే పుడతారని కొనియాడారు. అనంతరం కావలి ఎడవల్లి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి ఏఎస్ పేట మండల హెడ్ క్వార్టర్ లో జరిగే వేడుకకు సుమారు 50 బైకులతో ర్యాలీగా బయలుదేరి, పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు పేరున పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం, దుర్గా మిట్ట నెల్లూరు నందు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు గౌరవ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల ప్రకారం రాష్ట్రం అన్నివిధాలుగా అభివృధి చెందాలని కోరుతూ చంద్రబాబు గోత్రనామాలతో పూజా కార్యక్రమం చేయుట జరిగినది. తదుపరి భక్తులకు ప్రసాద వినియోగం చేయుట జరిగిందని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలియజేశారు.

# పట్టణంలో ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పొదలకూరు టీడీపీ కార్యాలయంలో ఘనంగా చేశారు. మండల పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి, సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌కట్ చేసి టీడీపీ నాయకులకు పంచి పెట్టారు. అనంతరం పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు .అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తలచీరి మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల భవిష్యత కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని కోరారు. దివాళా తీస్తున్న రాష్ట్రాన్ని ఆదుకోవాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలన్నారు. దేశ రాజకీయాలతో పాటు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు చెరగని ముద్ర వేశారన్నారు. 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 15 ఏళ్లు ప్రతిపక్షనేతగా తన రాజకీయ ప్రస్థానం కొనసాగింది. సైబరాబాద్ రూపశిల్పిగా నగరాన్ని విశ్వవేదికపై నిలిపిన చంద్రబాబు, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారన్నారు. అమరావతి రాజధానికి చంద్రబాబు సరికొత్త ఆలోచనలు తోడయ్యాయన్నారు. నవ నగరాలు సమ్మిళితమయ్యేలా అమరావతికి రూపకల్పన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ



నాయకులు కోవూరు బక్కయ్య నాయుడు, కోడూరు పెంచల భాస్కర్‌రెడ్డి, పులిపాటి వెంకటరత్న నాయుడు, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి, కరియాల శ్రీనివాసులు, ఆదాల సుగుణమ్మ, కలిచేటి శ్రీనివాసులురెడ్డి, మద్దిరిళ్ళ నరసింహులు యాదవ్, నారప నాయుడు, వెంపులూరు రామకృష్ణ, రామలింగయ్య, హనుమారెడ్డి, సుబ్బరామిరెడ్డి, కృష్ణ యాదవ్, కొంగి వెంకట రమణయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, మస్తానమ్మ, కలగట్ల సందీప్, సాధం గిరీష్, తల్లికా ప్రసాద్, అనీల్ కుమార్, విష్ణు, వీరేంద్ర, డేగ హరి నారాయణ, ఐత సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారసదస్సులకు సార్ధకత చేకూర్చాలి : సీడీపీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో మహిళలు, ప్రదానంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించేలా ముమ్మరంగా నిర్వహిస్తున్న సదస్సులకు సార్ధకత చేకూర్చేలా అందరూ పోషకవిలువల ఆహారాన్ని తీసుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలతలు పిలుపునిచ్చారు. పోషణ్‌పక్వాడ్‌లో బాగంగా పౌష్టికాహరపక్షత్సోవాల సందర్భంగా శనివారం ఆత్మకూరు మండలం వాసిలిలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సిడిపివో సునీలత, డిఎల్‌పివో, సర్పంచ్ చెలికారమాహరిబాబు అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పౌష్టికాహర ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన సదస్సులో సిడిపివో సునీలతలు ప్రసంగించారు. ప్రతి గర్భిణీ, ప్రతి బాలింత, పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండాలంటే తప్పకుండా పోషకవిలువల ఆహారం తీసుకోవాలని వారు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు పాలు, కోడిగ్రుడ్లు, బాలామృతం తదితరాలను అందిస్తుండడంతోపాటు పోషకవిలువల ఆహారపదార్ధాలను టేక్‌హొమ్‌రేషన్‌గా ఇస్తున్నారని, వాటితోపాటు తమకు అందుబాటులో లభించే పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలన్నారు. తద్వారా అందరూ ఆరోగ్యవతంగా ఉంటారని, రక్తహీనత సమస్య తలెత్తబోదని, ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె పేర్కొన్నారు. అందుబాటులో లభించే వాటితో తయారుచేసుకోవాల్సిన పౌష్టికాహారాన్ని గురించి వారు వివరించారు. అందరికీ పౌష్టికాహరం వలన కలిగెడి ప్రయోజనాలపట్ల మహిళలందరికీ అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని, పౌష్టికాహర ప్రదర్శనలు, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం, ర్యాలీలు, సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని సునీలతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం, ఆశాకార్యకర్త, అంగన్‌వాడీ కార్యకర్తలు నరసమ్మ, సరస్వతి, వెంకటలక్ష్మి, మస్తానమ్మ, లక్ష్మినారాయణమ్మ, వాణిశ్రీ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వపాఠశాలల బలోపేతానికి యుటిఎఫ్ ప్రత్యేక కృషి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, బడిఈడు చిన్నారులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా వారి తల్లిదండ్రులను చైతన్యపరచాలని, సమాయత్తం చేయాలని ఆత్మకూరులో యుటిఎఫ్ నాయకులు ప్రత్యేకంగా కృషిచేస్తున్నారు. ఆదివారం వారంతా పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లిలో జెడ్పిహైస్కూల్ పరిధిలోని అన్ని ఏరియాల్లో ముమ్మరంగా పర్యటించారు. మాడల్‌కాలనీ, ఎల్‌ఆర్‌పల్లి, ముస్లింఏరియా తదితర ప్రాంతాల్లో వారు ఇంటింటికెళ్ళి బడి ఈడుచిన్నారులన్న తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్య, వివిద సౌకర్యాలను గురించి వివరించి తప్పకుండా చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వారు కోరారు. ఈమేరకు కరపత్రాలను కూడా వారు పంపిణీ చేసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు ఆదివారాల్లో, ఇతర సెలవుదినాల్లో పర్యటిస్తూ తల్లిదండ్రులను చైతన్యపరుస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమవంతుగా ప్రత్యేకంగా కృషిచేస్తున్నారు. ఈ




కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎం.గంగాధర్, బి.శివప్రసాద్‌రావు, హెచ్.మురళీకృష్ణ, ఎస్.కె.ఖాదర్‌బాషా, ఎస్.మురళీకృష్ణ, మస్తాన్‌షరీఫ్, పి.ఎన్.మస్తాన్, ఏపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకురాలు మల్లిక ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## వధువును ఆశీర్వదించిన ఏపీ కాట్వా నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయసంఘం (ఏటికాట్వా) జిల్లా నాయకుడు పాపిశెట్టి నరశింహులు కుమార్తె శ్రావ్య వివాహ సందర్భంగా శనివారం స్వగ్రామమైన అనంతసాగరం మండలం లింగంగుంటలో నలుగుకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాట్వా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొని వధువు శ్రావ్యను ఆశీర్వదించి చిరుకానుక అందజేశారు. ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, జిల్లా నాయకులు పాపిశెట్టి జానకిరామ్, ఉదయగిరి నియోజకవర్గ నాయకుడు గాండ్ల బాలవెంగయ్య, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు కొలగాని పెంచలయ్య, కొండమూరు శ్రీనివాసులు, నాయకులు ఊచా చలపతి, మలిశెట్టి శ్రీనివాసులు, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి హైస్కూల్ ఎగ్జిక్యూటివ్‌కమిటీ చైర్మెన్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, పలువురు కాట్వా నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రావ్యను ఆశీర్వదించి నరశింహులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కలువాయిలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోనీ తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు వేంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అందరూ స్వీట్స్ పంచుకున్నారు. మండల పార్టీ కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ.. ముందు చూపు ముందడుగు చంద్రబాబు నాయుడు స్టైల్ అని కాలేజీలో చదివేటప్పుడే విద్యార్థులకు నాయకుడిగా కొనసాగి ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలందరినీ బంగారు బాటలో నడిపిస్తున్నాడని తెలియజేశారు. ఇప్పుడు ఆయన పీ-4 పేరిట పేదరిక నిర్మూలన కోసం పోరాటం చేస్తున్నారూ అని 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు చల్లా రఘురామిరెడ్డి,డాక్టర్ రాజేశ్, క్లస్టర్ ఇంచార్జీలు గడ్డం కిషోర్ రెడ్డి, జగదళ నాయుడు, యువ నాయకుడు చల్లా శివారెడ్డి, కలువాయి నీటి సంఘం అధ్యక్షుడు చల్లా విజయ భాస్కర్ రెడ్డి, సోమశిల ప్రాజెక్టు దక్షిణ కాలు 2యల్ కెనాల్ చైర్మన్ మల్లు విజయ కుమార్ రెడ్డి, పార్టీకార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు బియ్యం పంపిణీ చేసిన విద్యార్థులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీనివాసా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు శనివారం గిరిజనులకు బియ్యం పంపిణీ చేశారు. స్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సురేష్‌బాబు ఆధ్వర్యంలో స్కూల్ సిబ్బంది విద్యార్థులకు ఈవయసునుండే సేవాధృక్పథం అలవరచాలన్న లక్ష్యంగా సరికొత్త కార్యక్రమానికి కొంతకాలం క్రితం శ్రీకారం చుట్టారు. అన్నదాతసుఖీభవ అనే పేరుతో ఒక కార్యక్రమం రూపొందించారు. ప్రతి విద్యార్థి గురువారం గుప్పెడు బియ్యం తెచ్చి ఈపథకానికి అందజేయాలి. ఆ బియ్యాన్ని ఒక్కోదపా ఒక్కో గిరిజనకాలనీని ఎంచుకొని అక్కడి పేద ప్రజాలకు ఆ బియ్యాన్ని పంపిణీ చేసేలా నిర్ణయించారు. అందులో భాగంగా శనివారం ఆత్మకూరు పట్టణంలోని జమ్మలపాళెం గిరిజన కాలనీలో 70కుటుంబాలవారికి కరస్పాండెంట్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులచేతనే పంపిణీ చేశారు. ఈకార్యక్రమం నిర్వహించిన శ్రీనివాసా స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సురేష్‌బాబు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

## కోడిపందాల నిర్వాహకులు వ్యక్తులు అరెస్ట్



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం తురిమెర్ల అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు కోడిపందాలు నిర్వహిస్తు న్నట్లు దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్ అందిన సమాచారం మేరకు వారి సిబ్బందితో మెరుపు దాడులు నిర్వహించగా కోడిపందాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రెండు కోళ్లు, 1320/- రూపాయల నగదును స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో ఎవరైనా కోడిపందాలు పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవికాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు వేసవి సమయాలలో రాత్రిపూట ఆరు బయట నిద్రించేవారు విలువైన బంగారు ఆభరణాలను మెడలో ధరించి నిద్రించవద్దని సూచించారు. దగదర్తి మండలంలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సంచరిస్తే సమాచారం అందించాలని సూచించారు.

# తెలుగు కీర్తి కిరీటం చంద్రబాబు నాయుడు : ఎమ్మెల్యే కాకర్ల

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా తెలుగువాడు కాలర్ ఎగరేసుకొని తిరిగేలాగా చేసిన మహానాయకుడు సంక్షేమం అనే ఆయుధంతో సంక్షోభానికి వెన్నులో వణుకు పుట్టించి దాన్నికుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జమ్మలపాలెంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను జమ్మలపాలెం తెలుగుదేశం పార్టీనాయకులు సింగమనేని మనోజ్ కుమార్ యాదవ్, కాకు శ్రీకాంత్ యాదవ్, జాజుల కోటయ్యల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలేరమ్మ ఆలయం వద్ద కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన వేడుకలను అత్యంత సంబరంగా జరుపుకున్నారు. గ్రామ ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగనవాడి భవనం, సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దరం కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి చేస్తున్న అమూల్యమైన సేవలు పరిచల పట్ల అంకితభావం, రాజకీయ స్పష్టత ప్రజల్లో విశ్వాసం కలిగిస్తుందని అన్నారు. ఆయన రాష్ట్రానికి అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరి ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఆయన నాయకత్వంతో ప్రజలతో మమేకమై ఉదయగిరి నియోజకవర్గాన్ని స్వచ్ఛ ఉదయగిరిగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. జలదంకి మండలంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మించామని ఇందుకు దాదాపు 3.64 కోట్ల నిధులతో పనులు చేపట్టామని తెలిపారు. అనంతరం గ్రామంలోని మహిళలతో మాట్లాడారు. వారి




సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, వంటేరు జయ చంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు, మందపల్లి మాల్యాద్రి యాదవ్, అప్పలనాయుడు, జాజుల శివరామయ్య యాదవ్, కొల్ల రాధాకృష్ణ, జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి, టిడిపి నాయకులు పూనూరు రామకృష్ణారెడ్డి, గంట అశోక్, దివి శ్రీనివాసులు, బిజెపి నాయకులు ముడి కిషోర్ రెడ్డి, ఒంటె రాకేష్ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ్ చైతన్య, మండల అధ్యక్షులు తోట మురళి, జానీ, గ్రామ టిడిపి నాయకులు పోలుబోయిన మాల కొండయ్య, ప్రభాకర్, చిన్న, మండలంలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన టీడీపీ నేతలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో మండలంలోని టీడీపీ నేతలు కార్యకర్తలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఏఎస్ పేట మండల టీడీపీ కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా దర్గా వద్ద టెంకాయలు కొట్టారు అనంతరం దర్గా లోపల ఉన్న శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మ వారి సమాధుల పై గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం భారీగా బాణాసంచా కాల్చారు ఈ కార్యక్రమంలో రాజవోలు సొసైటీ మాజీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి మండల టీడీపీ నాయకులు పులిమి సుధాకర్ రెడ్డి షేక్ జిలాని భాష అల్లంపాటి మాధవరెడ్డి దేవరాల హజరత్ అయ్యా పైడి శ్రీనివాసులు నాయుడు అఫ్జల్ ఖాదర్ బాషా కృష్ణారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలను వింజమూరులో ఆది వారం తెలుగుదేశం జనసేన బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో తెలుగు దేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డిల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత పోలవరం ప్రదాత విజన్ కలిగిన నాయకుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం



జరుపుకోవడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న మహానేతగా కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధిలో శూన్యంగా ఉందని ప్రస్తుతం రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. రాష్ట్రంలోకి విదేశాల నుండి పెట్టుబడును ఆకర్షించే విధంగా కృషి చేస్తున్నారని రానున్న కాలంలో తెలుగుదేశం పారిశ్రామిక హబ్‌గా రూపొందుతుందని వారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రస్తుతం 75 సంవత్సరాలు వసంతంలో అడుగుపెట్టిన నవ యువకుడిగా అలుపెరగని పోరాట యోధునిక ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఈ మహానేతకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నారు. అదేవిధంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చంద్రబాబు ఆశయాలను నెరవేర్చేందుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పరిశ్రమల ఏర్పాటుతోనే సాధ్యం అవుతుందని అందుచేత పరిశ్రమలను ఈ నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు తగిన కృషి చేస్తున్నట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావుమాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్ నాయుడు గంగ పట్ల వెంగయ్య అరికొండ శ్రీనివాసులు గంగ పట్ల హజరత్తయ్య కొండపల్లి వెంకటేశ్వర్ నాయుడు దొరస్వామి నాయుడు ప్రసన్నకుమార్ షేక్ ఖాజావలి గణపవరం సుదర్శన్ రెడ్డి జనసేన మండలాధ్యక్షుడు బండారు సత్యనారాయణ షేక్ మహబూబ్ బాషా గువ్వల కృష్ణారెడ్డి పి మాల్యాద్రి కేవస్ నాయుడు తిరుపతి ఆచారి నూతలపాటి జయలక్ష్మి శివ పి.అంకయ్య జి శ్రీనివాస్ రెడ్డి ఇతర కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆదూరుపల్లిలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని ఆదూరుపల్లిలో కూడలిలో ఆదివారం తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి కేకును కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చీర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో, సంక్షేమం, అభివృద్ధి, రెండింటిని సమపాలంలో నిర్వహించే ఏకైక నాయకుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు ఏఎంసీ వద్ద స్టేడియం ప్రాంగణంలో చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆయుష్షు ను కాంక్షిస్తూ సప్త నదుల జలాలతో నిర్వహించే ఆయుర్ దేవతా హెూమంకు ఆత్మకూరు నియోజకవర్గం స్థాయిలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు బిసి సెల్ నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామం నుంచి ప్రజలు భారీగా తరలివెళ్లారు.

## ఆదోని ఎమ్మెల్యేని కలిసిన కైలాసం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఆదివారం జరిగిన మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారధిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీపా వంశీధర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ రాఘవేంద్ర, బీజేపీ సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు, పరందామయ్య, వెంకటకృష్ణ, గాంధీ, రాంబాబు, వెంకట్రావు, భాస్కర్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాతానుపల్లిలో ఘనంగా చంద్రబాబు జన్మదినోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడు మజరా సాతానుపల్లిలో ఆదివారం ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వమించారు. తొలుత గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. చంద్రబాబు నాయుడు ఆయమురారోగ్యాలతో సుఖసంతోషాలతో విలసిల్లాలని వారు తమ ప్రసంగాల్లో కోరుకున్నారు. చంద్రబాబు నాయుడు పాలనా విధానాలు, రాష్ట్రంలో సాధిస్తున్న అభివృద్ధి,.సంక్షేమం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి నాయకుడు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, సర్పంచ్ పూనుగుంట రేవతి, సోమశిల ప్రాజెక్టుకమిటీ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపట్ల అప్రమత్తత, జాగ్రత్తలు అవసరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అగ్నిప్రమాదాల పట్ల అందరూ తగు ప్రమత్తత, జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు ఇన్‌చార్జ్ అగ్నిమాపకాధికారి కె.శ్రీనివాసరావు కోరారు. అగ్నిమాపకవారోత్సవాల్లో భాగంగా శనివారం ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు, పాటించాల్సిన, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు ప్రయోగాత్మకంగా వైద్యులు, సిబ్బంది, రోగులు, వారితోఉన్న సహాయకులకు వివరించారు. ఈసందర్భంగా అగ్నిమాపకాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అగ్నిమాదాలు జరిగినపుడు నిరోధక చర్యలు ప్రాధమికంగా ఎలా తీసుకోవాలనే అంశాలను వారు ప్రయోగాత్మకంగా వివరించారు. గ్యాస్ సిలిండర్లు, వంటచెరుకు పొయ్యిలు వినియోగంలో జరిగే ప్రమాదాలు, ఇతరత్రా మండలు, విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ తదితరాలవలన అగ్నిప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, గతు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలు జరిగినపుడు ప్రాధమిక నిరోధక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. వంటపొయ్యివద్ద వంటచెరుకు నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. ప్రజలు తగిన అవగాహనతో వంటపొయ్యిని వినియోగించచన వెంటనే నిప్పులను ఆర్పివేయాలని పూరిగుడిసెల్లో కిరోసిన్ దీపాలను తగినంత రక్షణతో వినియోగించుకోవాలని, గుడిసెల్లో విద్యుత్‌వైర్ల జాయింట్లు లేకుండా చూసుకోవాలని, విద్యుత్‌వైర్ల క్రింద గడ్డివాములు వేయరాదని, ఎండుగడ్డిని వాహనాల్లో తరలించే సమయంలో విద్యుత్‌వైర్లు తగలకుండేలా వేసుకోవాలని, నివాసగృహాల్లో కిరోసిన్, డీజిల్, పెట్రోల్‌ను రక్షణలేకుండా నిల్వ ఉంచరాదని, అగ్నిప్రమాదాలు జరుగకుండేలా తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమివ్వాలని, ఇలాంటి సంఘటనల గురించి అందరూ అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సుధాకర్‌రావు, రాజేంద్ర, రబ్బాని, ఇమ్మానియేల్, హాస్పిటల్ ఆర్‌ఎంవో డాక్టర్ ఉషాసుందరి, వైద్యులు, సిబ్బంది, రోగులు, సహాయకులు పాల్గొన్నారు.

# లేబర్‌కోడ్‌చట్టసవరణలు రద్దుచేయాలి : సీఐటీయు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్రప్రభుత్వం 44 కార్మికచట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తెస్తూ చేసిన చట్టసవరణలను రద్దు చేయాలని సిఐటియు నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు జి.వి.శిప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరులోని సిపిఎం కార్యాలయంలో సిఐటియు ఆత్మకూరు మండల సర్వసభ్యసమావేశం నిర్వహించి వివిద అంశాలను చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈసందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. రద్దుచేసిన కార్మికచట్టాలను పునరుద్ధరించాలని, లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, ప్రభుత్వరంగ పరిశ్రమలను కాపాడాలని, 8గంటల పనివిధానం కొనసాగించాలని, విద్య, వైద్యం, విద్యుత్ తదితర ప్రాధమిక రంగాలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఈ డిమాండ్ల సాధనకై మే20న నిర్వహించ తలపెట్టి, సార్వత్రికసమ్మెను అందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు. మేడే సందర్భంగా ఆత్మకూరులో ఆర్టీసీ డిపోనుండి 1000మంది కార్మికులతో ప్రదర్శన జరపాలని సమావేశంలో తీర్మానించారు. ఈమేరకు అన్నిఅంశాలను తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధానకార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, ఉపాధ్యక్షుడు కె.డేవిడ్‌రాజు, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకుడు మహ్మదాలీ, ఎల్‌ఐసియూనియన్ నాయకుడు టి.రమేష్, యుటిఎఫ్ నాయకులు హెచ్.హరికృష్ణ, బి.శివప్రసాద్, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ నాయకురాలు పి.రాధ, ఆశాకార్యకర్తల సంఘ నాయకురాలు బి.రమణమ్మ, హెల్త్‌ఎంప్లాయిస్ నాయకుడు పి.జిలాని, యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు షేక్ మస్తాన్, కె.బాబు, పెంచలరావు, మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ నాయకుడు దేవరపాటి చిన్నబాబు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో స్వచ్ఛదివస్, స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో శనివారం స్వచ్ఛఆంధ్రా, స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రత్యేకాధికారులు పర్యవేక్షణలో పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది ర్యాలీలు, సదస్సులు, ప్రతిజ్ఞలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉండాలని, అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛఆంధ్రా, స్వచ్ఛదివస్ నినాదంతో ప్రతినెలా 3వశనివారం ఈకార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. వ్యర్థాల నిర్వహణ గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. పాతబడిన వస్తువులను నిల్వఉంచరాదని వారు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద, మహిళా సంఘాలవారు, ఉద్యోగులు, అధికారులు తదితరులంతా భాగస్వామ్యులు కావాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఆయన మండలంలో కార్యక్రమాలను పర్యవేక్షించారు. కరటంపాడులో ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్, చెర్లోయడవల్లిలో ఏపిడి శంకరనారాయణ, మండల విస్తరణాధికారి డేవిడ్, వాసిలిలో డిఎల్‌పివో నయీమ్‌తాజ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో వివిద శాఖల అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా ఆదివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రూరల్ టిడిపి ఇంచార్జీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలు మేరకు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో బాబు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా 36 వ డివిజన్ ఇన్‌చార్జ్జి షేక్ అబ్దుల్ రసూల్, సీనియర్ నాయకులు మాజీ నర్సింహ స్వామి దేవస్థానం మెంబర్ బాపనపల్లి శశిధర్ ఆధ్వర్యంలో వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం నందు చంద్రబాబు నాయుడు గోత్ర నామాలు చెప్పి పూజ చేయించి వారు ఆయు ఆరారోగ్యాలతో ఉండాలని ఈ రాష్ట్రన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర ప్రజఅందరూ సుభిక్షంగా ఉండాలని ఆ దేవాదేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ టిడిపి నాయకులు కయ్యురు మనోహర్, సి హెచ్ మారుతి, షేక్ ముజమిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేకును టిడిపి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. అపారమైన అనుభవం సమర్థవంతమైన పాలనతో రాష్ట్రానికి మంచి భవిష్యత్ అందించే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. సుదీర్ఘకాలం రాష్ట్రానికి ఆయన సేవలు అందించాలని పేర్కొన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్లోని దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరం ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగే దీర్ఘాయుష్షు కోరుతూ చేపట్టిన మహా హోమం కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ స్కూటర్ ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పులిమి సుధాకర్ రెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షులు దేవరాల హజరత్ య్యా అల్లంపాటి మాధవరెడ్డి షేక్ జిలాని బాష ఎస్ జనార్దన్ రెడ్డి నరసయ్య మహేష్ డాక్టర్ షేక్ ఖాజామియా షేక్ ఖాదర్ బాషా పైడి శ్రీనివాసులు అఫ్జల్ పద్మయ్య నాయుడు నీలం గోవిందయ్య డి.వెంకటేశ్వర్లు ప్రసాద్ సుబ్బారెడ్డి ఏ.కృష్ణా రెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెర్లోయడవల్లిలో ఉచిత వైద్యశిబిరం

- 120మందికి వైద్య పరీక్షలు
- కేతా చొరవతో డాక్టర్ ప్రమీల వైద్యసేవలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లిలో శనివారం ప్రత్యేక మెగా ఉచితవైద్యశిబిరాన్ని నిర్వహించగా బెంగుళూరుకు చెందిన వైద్యనిపుణులు డాక్టర్ మాదమాల ప్రమీల ప్రజలకు వైద్యపరిక్షలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి ప్రత్యేక చొరవ,శ్రద్ధతో ఆరేడు సంవత్సరాలుగా తమ సమీపబంధువు డాక్టర్ ప్రమీల ద్వారా రెండు నెలలకొకదపా ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం, ప్రజలకు వైద్య పరిక్షలు నిర్వహించడం, మందులు ఉచితంగా అందించడం సాగుతోంది. శనివారం నిర్వహించిన శిబిరంలో 120మందికి వైద్యపరిక్షలు నిర్వహించి మందులను కూడా ఉచితంగా అందజేశారు. షుగర్, బిపి వ్యాధిగ్రస్థలకు రెండునెలలకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీచేశారు. ఆలంబనఫౌండేషన్ -ఇండియా వారు మందులను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రమీల ప్రజలకు ఆరోగ్యం గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు. కేతా విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామస్థులు ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యాంగా తనవంతుగా చొరవతీసుకొని డాక్టర్ ప్రమీలద్వారా వైద్యశిబిరాలను కొనసాగిస్తున్నానన్నారు. ఈ శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని విజయభాస్కరరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అల్లంపాటి రాజేష్, ఏఎన్‌ఎం షంషాద్‌బేగమ్, ఆశాకార్యకర్త కాంతమ్మ, కామిరెడ్డి అశోక్, అంబటి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్రమం తప్పకుండా తమ ఆరోగ్యంకోసం ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ ప్రమీల, నిర్వాహకులు కేతా విజయభాస్కరరెడ్డిలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.